సాక్షి
తిరుపతి

బుధవారం, 24, ఏప్రిల్, 2024



తెప్పోత్సవం..పరిపూర్ణం

తిరుపతి శ్రీకోదండరామస్వామి తెప్పోత్సవాలు మంగళవారం ఆగమోక్తంగా ముగిశాయి. - 8లో



ఘనంగా చండీయాగం

నూళ్లూరుపేట రూరల్ : చెంగాళమ్మ ఆలయంలో ఉభయకర్త, శ్రీసిటీ ఎండీ ఆధ్వర్యంలో చండీ యాగాన్ని నిర్వహించారు.



చెవిరెడ్డితోనే ధీమా..భరోసా

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన కుటుంబంతోనే పేదలకు భరోసా దక్కుతుందని పలువురు కొనియాడారు. - 8లో

న్యూస్‌రీల్

శ్రీవారి దర్శనానికి 6 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 2 కంపార్ట్‌మెంట్లు నిండాయి. సోమవారం అర్ధరాత్రి వరకు 62,894 మంది స్వామివారిని దర్శించుకోగా 22,894 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.31 కోట్లు మర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 6 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఆలయంపై ఆరోపణలు అవాస్తవం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంపై హేమచంద్రారెడ్డి అనే వ్యక్తి చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఈవో ఎస్వీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. హేమచంద్రారెడ్డి అనే వ్యక్తి ఆలయం నుంచి వెండి వస్తువులను బెంగళూరుకు తీసుకెళ్లాడని... భారతి అనే మహిళ నుంచి రూ.10 లక్షలు తన ఖాతాలో జమ అయిందని, ఈ విషయమై తిరుపతి ఎస్పీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పడం అవాస్తవమని తెలిపారు. హేమచంద్రారెడ్డికి ఆలయానికి ఎలాంటి సంబంధం లేదని, దేవదాయశాఖకు లోబడి భక్తులు సమర్పించే బంగారు, వెండి వస్తువులను ఎప్పటికప్పుడు ఆలయం తరఫున రసీదు అందజేస్తామని స్పష్టం చేశారు. వారు ఇచ్చిన బంగారు ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి లాకర్స్‌లో భద్రపరుస్తామని తెలిపారు. ఇక స్వామి, అమ్మవార్ల మూలవర్లకు, ఉత్సవమూర్తులకు అలంకరించే వెండి, బంగారు ఆభరణాలు ఆలయ అకౌంటెంట్ ద్వారా రిజిస్టర్‌లో నమోదు చేసి బాధ్యత గల రెగ్యులర్ సిబ్బందికి అందజేస్తామని తెలిపారు. ఆలయానికి సంబంధించిన బంగారు, వెండి భద్రంగానే ఉందని, అపోహలు నమ్మొద్దని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.


మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

తిరుపతి ఎడ్యుకేషన్ : పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తిరుపతి డీఈఓ డాక్టర్ వీ.శేఖర్ తెలిపారు. ఆయా తేదీలలో రోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు ఉంటాయన్నారు. ఇందులో భాగంగా మే 24న ఫస్ట్ లాంగ్వేజ్ (గ్రూప్–ఏ), ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ –1 (కాంపోజిట్ కోర్సు), 25న సెకండ్ లాంగ్వేజ్, 27న ఇంగ్లిష్, 28న మ్యాథ్స్, 29న ఫిజికల్ సైన్స్, 30న బయలాజికల్ సైన్స్, 31న సోషియల్ స్టడీస్, జూన్ 1న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్–2 (కాంపోజిట్ కోర్సు), ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్–1 (సంస్కృతం, అరబిక్, పర్షియన్), 3న ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్–2 (సంస్కృతం, అరబిక్, పర్షియన్) సబ్జెక్టుల్లో పరీక్ష జరుగుతుందని డీఈఓ తెలిపారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు, అలాగే రీ–కౌంటింగ్, రీ–వెరిఫికేషన్‌కు ఈ నెల 23 నుంచి 30వ తేదీలోపు అపరాధ రుసుము లేకుండా, మే 1 నుంచి 23వ తేదీలోపు అపరాధ రుసుముతో ఫీజు చెల్లించుకోవచ్చున్నారు.

మైగ్రేషన్ సర్టిఫికెట్..

మైగ్రేషన్ సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు డిజిటల్ సంతకం చేసిన మైగ్రేషన్ సర్టిఫికెట్‌ను పొందేందుకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని డీఈఓ తెలిపారు. ఫలితాలు ప్రకటించిన నాలుగు రోజుల తరువాత డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్ఈ.ఏపీ.జీఓవీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో మైగ్రేషన్ సర్టిఫికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు.

డిస్టిలరీ పరిసరాల్లో రాత్రిపూట గస్తీ



తనిఖీ చేస్తున్న ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

రేణిగుంట: డిస్టిలరీల పరిసరాల్లో రాత్రిపూట గస్తీ ఏర్పాటు చేయాలని ఎక్సైజ్, డిస్టిలరీ అధికారులను ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఆదేశించారు. సంబంధిత యాజమాన్యం ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం రేణిగుంట మండలంలోని కరంబాడి ఎస్వార్ డిస్టలరీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. డిస్టిలరీ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, గోదాములోని స్టాకు వివరాలను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ తరచూ తనిఖీలు చేపట్టి అనుమానాస్పదంగా ఏవైనా తారసపడితే వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా అదనపు ఎస్పీ సెబ్ రాజేంద్ర, రేణిగుంట డీఎస్పీ భవ్యకిషోర్, సెబ్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, డిస్టలరీ అధికారిణి ప్రమీలరాణి తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల జోరు కొనసాగుతోంది. ఐదో రోజు మంగళవారం జిల్లా వ్యాప్తంగా 32 నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటి వరకు మొత్తం 134 నామినేషన్లు వచ్చినట్టు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీ నాటికి నామినేషన్ల గడువు పూర్తికానుండడంతో అభ్యర్థులు బుధ, గురువారాల్లో పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. నామినేషన్ల సందర్భంగా ఆర్వో కార్యాలయాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు.

– తిరుపతి అర్బన్

ఐదో రోజు 32 నామినేషన్లు

- ఇప్పటి వరకు 134 నామినేషన్లు దాఖలు
- రేపటితో నామినేషన్లకు గడువు పూర్తి
- సత్యవేడులో ప్రభంజనం
- జిల్లాలోనే అత్యధిక మెజారిటీ సత్యవేడులోనే వస్తుందని ధీమా
- ఇక ఆదిమూలం శాశ్వతంగా ఇంటికే పరిమితం
- సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ రోడ్ షోలో మంత్రి పెద్దిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు



సత్యవేడు: ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ నామినేషన్‌కు పోటెత్తిన అభిమానులు(ఇన్‌సెట్) నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్

నామినేషన్ల కోలాహలం

వరదయ్యపాళెం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని.. అందుకు నిదర్శనమే రాజేష్ ఎన్నికల నామినేషన్ కార్యక్రమానికి హాజరైన జనసందోహమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ఎన్నికల నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి హాజరయ్యారు. సత్యవేడులోని సాయిబాబ ఆలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు, అభిమానులు మేమంతా సత్యవేడు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపునకు సిద్ధమని మద్దతు పలికారు. ఈ సందర్భంగా సత్యవేడు టవర్‌క్లాక్ వద్ద రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ఆదరించి ఆదిమూలంకు రెండు పర్యాయాలు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా గెలిపించామని, అయితే ఆయన తన స్వలాభాల కోసం చంద్రబాబుతో జతకట్టి ఆయన చెంతకు చేరారని, ఇక ఆయన శాశ్వతంగా ఇంటికే పరిమితమవుతారని తెలిపారు. ఆదిమూలంపై రానున్న రోజుల్లో గ్రామాల్లో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. నామినేషన్ ప్రక్రియకు ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన జనసందోహం చూస్తే ఆదిమూలంను ఓడించేందుకు ప్రజలు ఎంత కసిగా ఉన్నారో తెలుస్తోందన్నారు. చంద్రబాబు మోసాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఆయన కూటమిని చిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇదే సత్యవేడులో నాలుగు రోజుల క్రితం చంద్రబాబు అవాకులు, చవాకులు మాట్లాడారని, ఆయన ఎంత ఎక్కువ మాట్లాడితే నాకు ఇదే నియోజకవర్గంలో అంత ఆదరణ రెట్టింపు అవుతుందన్నారు. సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు చంద్రబాబు ఎత్తుగడలు వేస్తున్నారని, వాటిని చిత్తు చేసేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. దళితులను ఆదరించేది ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నేనైతే, రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. రాజకీయ అనుభవం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన రాజేష్ మంచి మనస్తత్వం కలిగిన వ్యక్తి అని, సేవా గుణంతో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాడని, ఆ నమ్మకంతోనే సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్య ర్థిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో మీ ముందుకు వచ్చాడన్నారు. ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చిన ఎంపీ మద్దెల గురుమూర్తిని కూడా మళ్లీ గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో తాడిపర్తి నియోజకవర్గ పరిశీలకులు బీరేంద్రవర్మ, తిరుపతి జిల్లా సోషల్ మీడియా కో–కన్వీనర్ రాకేష్, జిల్లా మహిళా కన్వీనర్ బొర్రా మాధవిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్లు సునీల్ కుమార్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, అపరంజిరాజు, విద్యానాథరెడ్డి, గవర్ల కృష్ణయ్య, కేవీ చలపతిరాజు, సారకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ బాలాజీరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి భాస్కర్ నాయుడు, ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్స్ మాజీ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పార్టీ నాయకులు దామోదర్‌రెడ్డి, చిన్నా, చిన్నదొరై, బందిల సురేష్, చంద్రశేఖర్‌రెడ్డి, తరణి ధనంజయరెడ్డి, గురవయ్య, నిరంజన్‌రెడ్డి, బెల్లు రమేష్ పాల్గొన్నారు.

నూకతోటి రాజేష్ నామినేషన్ దాఖలు

సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి మంగళవారం మూడు సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ(వైఎస్సార్‌సీపీ) తరఫున నూకతోటి రాజేష్ రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఆయన ఆర్వో నరసింహులు, సహాయ అధికారి రామాంజనేయులుకు అందజేశారు. అలాగే లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరఫున జీ.విజయకుమార్ నామినేషన్‌ను దాఖలు చేశారు.



సత్యవేడులో రిటర్నింగ్ అధికారి నరసింహులుకు నామినేషన్ అందజేస్తున్న నూకతోటి రాజేష్

సత్యవేడును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

ఎంపీగా తాను, ఎమ్మెల్యేగా రాజేష్‌ను గెలిపిస్తే తమ ఇద్దరి సమన్వయంతో సత్యవేడు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఇప్పటికే సత్యవేడు నియోజకవర్గంలో ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో 91శాతం కుటుంబాలకు సంక్షేమం ద్వారా రూ.2వేల కోట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

మీ సేవకుడిగా పనిచేస్తా

నియోజకవర్గంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా ఒక సేవకుడిలా పనిచేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ తెలిపారు. ప్రచార సమయంలో ఇప్పటికే తన దృష్టికి వచ్చిన సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి ఎమ్మెల్యేగా గెలుపొందిన తక్షణమే ఆ పనులు పూర్తిచేసేందుకు కృషి చేస్తానన్నారు.



గూడూరులో పోటెత్తిన అభిమానులు (ఇన్‌సెట్) నామినేషన్ దాఖలు చేస్తున్న మేరిగ మురళీధర్, బల్లి కల్యాణ్‌చక్రవర్తి



గూడూరు జనసముద్రం

గూడూరురూరల్ : గూడూరు జనసంద్రమైంది. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. గూడూరు పట్టణంలో ఎక్కడ చూసినా జనప్రవాహమే కనిపించింది. ముందుగా ఆయనను అన్ని మతాలకు చెందిన మత పెద్దలు ఆశీర్వదించారు. అనంతరం ర్యాలీగా పట్టణంలోని హైస్కూల్ రోడ్డు మీదుగా, గాంధీబొమ్మ, బొడ్డు చౌక, సంఘం థియేటర్, ఆస్పత్రి రోడ్డు, టవర్ క్లాక్ సెంటర్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్‌కు అందజేశారు. దారిపొడవునా జై జగన్.. జైజై జగన్ నినాదాలు మిన్నంటాయి. కళాబృందాలు నృత్యాలు కార్యకర్తలను ఉర్రూతలూగించాయి. ర్యాలీలో మహిళా కార్యకర్తలు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.



తిరుపతిలో జనసేన అభ్యర్థి ర్యాలీలో చిన్న పిల్లలు

అఫిడవిట్ల సమర్పణ

సాక్షి, నెట్‌వర్క్ : తిరుపతి జిల్లా వ్యాప్తంగా ప్రధాన పార్టీలైన వైఎస్సార్‌సీపీ, జనసేన నుంచి మంగళవారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గూడూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరిగ మురళి, సత్యవేడు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నూకతోటి రాజేష్, తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో వారు పొందు పరిచిన అఫిడవిట్ వివరాలు ఇలా ఉన్నాయి.

క్లీన్‌చిట్

బ్యాంకు బ్యాలెన్స్ : 2,13,57,300
బంగారం : 100 గ్రాములు
ఇల్లు : (42 అంకణాలు): రూ.1.5 కోట్లు
మెట్ట భూములు : డీకేటీ విలువ: రూ.5 లక్షలు
వాహనాలు: మూడు కార్లు, రూ.60.55లక్షలు
అప్పులు: రూ.73,81,740
భార్య జ్యోతి చేతిలో ఉన్న నగదు: 35,000
వాహనాలు జేసీబీ : రూ.10 లక్షలు
బంగారు ఆభరణాలు : 400 గ్రాములు
కేసులు : లేవు

భూములు లేవు

నియోజకవర్గం: సత్యవేడు
అభ్యర్థి పేరు: ఎన్.రాజేష్
పార్టీ: వైఎస్సార్‌సీపీ
చదువు: బీఏ
పిల్లలు : కొడుకు
చరాస్తులు: రూ.10,98,525
స్థిరాస్తులు: రూ.14 లక్షలు
బంగారం: 100 గ్రాములు
భార్య: చైతన్య భాను
స్థిరాస్తులు: రూ.56,39,550
చరాస్తులు: రూ.85,28,256
బంగారం: 450 గ్రాములు
అప్పులు: రూ..3,04,64,723
కేసులు : లేవు
పెట్రోల్ బంకు: భార్య పేరుతో ఉంది

అజెండాలు లేని కూటమి ఎందుకు?

- చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ విన్యాసాలు ప్రజలు నమ్మరు
- పెత్తందారుల పక్షపాతి చంద్రబాబు.. పేదల పక్షపాతి సీఎం జగన్
- ప్రతి పేదవాడి ఇంటా జగనన్న సంక్షేమ పంట
- సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆదరాభిమానాలు జగనన్న గెలుపునకు నాంది
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన



1వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూమన



13వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి మంగళం : ప్రజలకు ఏమి చేస్తారన్న అజెండాలు లేకుండానే జెండాలు పట్టుకున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలు ఏవిధంగా ఓట్లు వేస్తారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ప్రశ్నించారు. తిరుపతి 1వ డివిజన్ కార్పొరేటర్ ఆదం రాధాకృష్ణారెడ్డి, 13వ డివిజన్‌లో కార్పొరేటర్ కోటూరు ఆంజినేయులు, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్‌కే.బాబు ఆధ్వర్యంలో, 21వ డివిజన్‌లో అనీల్ ఆధ్వర్యంలో, 39వ డివిజన్ కార్పొరేటర్ పునీత, బొగ్గుల వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే భూమనతోపాటు, మేయర్ డాక్టర్ శిరీష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను వంచించడానికి, అబద్ధాలతో మోసగించి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న దురుద్దేశంతో కూటమి ఏర్పడిందే తప్ప ప్రజలకు మంచి చేయాలని కాదన్నారు. చంద్రబాబు 14ఏళ్ల పాలనంతా పెత్తందారులకు కొమ్ముకాశాడే తప్ప పేదలను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. చంద్రబాబు చిన్నపాటి సంక్షేమాన్ని అందించారని కూటమి నాయకులు ప్రజల్లోకి వచ్చి ధైర్యంగా చెప్పగలరా? అని ప్రశ్నించారు. అదే ఐదేళ్ల జగనన్న పాలనలో పేదల పక్షపాతిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రతి పేదవాడి ముంగిటకే జగనన్న సంక్షేమాన్ని అందించారని గుర్తుచేశారు. తిరుపతిలో కూటమి నాయకులు ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా తమ కుటుంబంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తిరుపతిలో తన కుమారుడు అభినయ్ చేసిన అభివృద్ధి, ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు.

క్లుప్తంగా

వరుస ఇళ్లలో చోరీ

చంద్రగిరి: గుర్తు తెలియని వ్యక్తులు వరుస ఇళ్లలో చోరీకి పాల్పడిన ఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. స్థానిక పాతపేట ముకుంద వీధికి చెందిన నర్మద ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు బీరువాలోని సుమారు 80 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, పక్కనే ఉంటున్న విజయ ఇంట్లో వెండి వస్తువులు, పుణ్యవతి అనే మరో మహిళ ఇంట్లో రూ.1.5లక్షల నగదును దోచుకెళ్లారు. ఈ మేరకు బాధితులు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన క్లూజ్ టీం అధికారులు, వేలి ముద్రలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సత్యవేడుకు అదనపు పరిశీలకులు

తిరుపతి అర్బన్: సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గానికి అదనపు పరిశీలకుడిగా పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన చింతల ద్వారకనాథరెడ్డిని నియమిస్తూ వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ మేరకు ఆయన మంగళవారం నుంచి సత్యవేడు అసెంబ్లీ అదనపు పరిశీలకులుగా బాధ్యతలు నిర్వహించనున్నారు.

జనసేనలో సేన పదాన్ని తొలగించండి


దొరబాబు

తిరుపతి లీగల్: జనసేన పార్టీలోని సేన అనే పదాన్ని తొలగించేటట్టు ఆదేశాలు ఇవ్వాలని మంగళవారం కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఓ లేఖ రాసినట్లు వైఎస్‌ఆర్‌సీపీ తిరుపతి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు, న్యాయవాది టి.మునిబాల సుబ్రమణ్యం (దొరబాబు) తెలిపారు. 'సేన ' అంటే సైన్యం అని అర్థం వస్తుందన్నారు. భారత సేన అంటే భారత సైన్యం అని, భారత వాయు సేన అంటే భారత వైమానిక దళం అని అర్థమన్నారు. ఈనాటికి మన దేశంలో 18 శాతం నిరక్ష్యరాస్యులున్నారని, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో 33 శాతం నిరక్ష్యరాస్యులు ఉన్నారని దొరబాబు గుర్తుచేశారు. అందువల్ల వెంటనే సేన అనే పదాన్ని తొలగించేటట్టు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

కళ్లుండీ చూడలేని కబోదులా?



- పేదల ఆస్పత్రులపైనా పచ్చ పైత్యం
- జిల్లాలో మెరుగుపడిన వైద్యసేవలు
- జగనన్న పాలనలోనే బలోపేతం
- కానీ అసత్య కథనాలతో విషం కక్కుతున్న పచ్చపత్రిక
- మండిపడుతున్న రోగులు

తిరుపతి తుడా: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వైద్య రంగంలో పెనుమార్పులు తీసుకొచ్చింది. ఆస్పత్రుల అభివృద్ధిని పరుగులు పెట్టించింది. నాడు–నేడుతో పీహెచ్‌సీల రూపురేఖలు సమూలంగా మార్చేసింది. వైఎస్సార్ క్లినిక్‌లతో పల్లెకు వైద్యసేవలను తీసుకొచ్చి పేదలకు ఊపిరిపోసింది. ఈనేపథ్యంలో పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో సకల వసతులను కల్పించింది. దీని కోసం కోట్లాది రూపాయలు వెచ్చించింది. తద్వారా పేదలకు ఆరోగ్య భద్రత లభిస్తోంది. ఆరోగ్యశ్రీన పరిధిని రూ.25 లక్షల వరకు పెంచి పేద రోగులకు అండగా నిలిచింది. కానీ దీనిపై పచ్చమీడియా తప్పుడు రాతలతో రోగుల సహనాన్ని పరీక్షిస్తోంది. కట్టుకథలు అల్లి ప్రజలను గందరగోళంలోకి నెట్టేస్తోంది. అసలు వాస్తవాలు మీరే చదవండి..

మెరుగైన వైద్యం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జిల్లా ఆస్పత్రుల్లో పెనుమార్పులు తీసుకొచ్చింది. ఆపరేషన్, సిజేరియన్ల సంఖ్యను పెంచింది. వసతులు, ఆస్పత్రి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించింది. ఆస్పత్రికి వైస్సార్ ఆరోగ్య ఆసరా నుంచి నిధులు కేటాయిస్తోంది. తద్వారా వచ్చే నిధులను ఆస్పత్రి అభివృద్ధికి, అత్యవసర వస్తువుల కొనుగోలుకు ఉపయోగపడుతోంది. ఎలాంటి అవకతవకలు లేకుండా కమిటీ ద్వారా అధికారులు చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేసింది. పీహెచ్‌సీలో నిరంతర సేవలు అందిస్తోంది. ప్రసవాలను పోత్సహిస్తోంది. ప్రతినెలా 300కు పైగా ప్రసవాలు జరుగుతున్నాయి. 214 రకాల మందులు, మాత్రలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంది. ప్రతి పీహెచ్‌సీలోనూ 14 మంది సిబ్బంది ఉండేలా చర్యలు చేపట్టింది. ల్యాబ్ పరీక్షల సంఖ్యను పెంచింది. ఫలితంగా పీహెచ్‌సీలో ఓపీల సంఖ్య గణనీయంగా పెరిగింది. అలాగే సీహెచ్‌సీ, ఏరియా ఆస్పత్రుల్లో అభివృద్ధి పనులపై దృష్టిసారించింది.

సిబ్బంది కొరతకు చెక్

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైద్యశాఖలో పోస్టుల భర్తీపై దృష్టి సారించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో 457 పోస్టులను అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసింది. డీసీహెచ్‌ఎస్ పరిధిలో 335, ఎన్‌హెచ్‌ఎం పరిధిలో 568 పోస్టులను భర్తీ చేసింది.

అత్యవసరానికి కుయ్..కుయ్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండలానికి ఒకటి చొప్పున్న 108 వాహనాలను కేటాయించారు. అందులో అన్ని రకాల వసతులు ఉండేలా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 33 108 వాహనాలున్నాయి.

హెల్త్ క్లినిక్‌ల వివరాలు

సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక వైద్య రంగానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఇంటివద్దకే వైద్యం, ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ వంటివి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఇటీవల రుయాలో ప్లాస్టిక్ సర్జరీని విజవంతంగా నిర్వహించిన రుయా సూపర్ స్పెషాలిటీ వైద్యులు



రుయాలో సూపర్ స్పెషాలిటీ వైద్యం


సిటీ డయోగ్నోస్టిక్ సెంటర్

తిరుపతి రుయా ఆస్పత్రిలో నాలుగు నెలల క్రితం నుంచి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంలో కొన్ని విభాగాలు ఉన్నా వైద్యుల కొరత కారణంగా సరైన వైద్యం అందేది కాదు. ప్రస్తుతం నాడు–నేడుతో ఆస్పత్రి అభివృద్ధికి రూ.400 కోట్లు కేటాయించారు. ఇందులో దాదాపు రూ.160 కోట్ల పనులు పూర్తయ్యాయి. 10 విభాగాల్లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. పేద రోగులకు కార్పొరేట్ తరహా సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇటీవల ఇద్దరికి ప్లాస్టిక్ సర్జరీలు, మరో నలుగురికి అరుదైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేశారు.



ఈనాడులో ప్రచురితమైన తప్పుడు కథనం



కోవిడ్ కట్టడిలో..

రెండేళ్ల క్రితం కరోనా మహమ్మారి పంజా విసిరింది. దీని నుంచి ప్రజలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కవచంలా నిలిచింది. ఏ రాష్ట్రంలో చేయని విధంగా వలంటీర్ల ద్వారా ఇంటింటా సర్వే చేపట్టి కరోనా పాజిటివ్ కేసులను గుర్తించింది. బాధితులు కోలుకునేంత వరకు అండగా నిలబడింది. మొత్తం 36 కోవిడ్ సెంటర్లను, 19 ల్యాబ్‌లు, నిత్యం 12 వేల పరీక్షలు చేసేలా చర్యలు చేపట్టింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 35,67,999 పరీక్షలు చేయగా.. 2,77,785 పాజిటివ్ కేసులను గుర్తించింది. వారి ఆరోగ్య భద్రతతోపాటు కోలుకునే వరకు ఉచిత సేవలను అందించింది. ఇందుకు గాను రూ.53.8 కోట్లు వెచ్చించింది. వైద్య సిబ్బంది జీతభత్యాల కోసం రూ.20 కోట్లు వ్యయం చేసింది. ఆక్సిజన్ ప్లాంట్‌లను నెలకొల్పింది.

తిరుపతి జిల్లా సమాచారం

ఆరోగ్య కేంద్రాలు **439**

కొత్తగా నిర్మాణం చేపట్టిన ఆరోగ్య కేంద్రాలు	ఇప్పటి వరకు పూర్తి చేసుకున్న భవనాలు
385	**74**
దాదాపుగా పూర్తయిన భవనాలు	ఒక్కో విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి
211	రూ.**60**లక్షలు

అర్బన్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణానికి రూ.**93**లక్షలు

సూపర్ స్పెషాలిటీ విభాగాలు	వైద్యుల నియామకాలు
సిటీ సర్జరీ	ప్రొఫెసర్ –1
ప్లాస్టిక్ సర్జరీ	ప్రొఫెసర్–1, అసిస్టెంట్ ప్రొఫెసర్లు–2
న్యూరో సర్జరీ	అసిస్టెంట్ ప్రొఫెసర్లు–2
పీడియాట్రిక్ సర్జరీ	అసిస్టెంట్ ప్రొఫెసర్లు–2
న్యూరాలజీ	అసిస్టెంట్ ప్రొఫెసర్లు–2
యూరాలజీ	అసిస్టెంట్ ప్రొఫెసర్–1
కార్డియాలజీ	అసిస్టెంట్ ప్రొఫెసర్–1
నెఫ్రాలజీ	అసిస్టెంట్ ప్రొఫెసర్లు–2
మెడికల్ ఆంకాలజీ	అసిస్టెంట్ ప్రొఫెసర్–1
సర్జికల్ ఆంకాలజీ	అసిస్టెంట్ ప్రొఫెసర్–1

అభివృద్ధి ఇలా..

- పీజీ హాస్టల్: రూ.18 కోట్లు
- సిటీ దయాగ్నో సెంటర్ : రూ.23.32 కోట్లు
- రీజినల్ డ్రగ్ స్టోర్ సెంటర్: రూ. 21 కోట్లు
- అత్యవసర విభాగం: రూ. 40.21 కోట్లు
- యూజీ హాస్టల్ : రూ. 8.21 కోట్లు

బాబు ముసుగులో పచ్చ మీడియా

రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లేందుకు చంద్రబాబునాయుడు ముసుగులో పచ్చ మీడియా కొమ్ముకాస్తోంది. బాబు డైరెక్షన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తప్పుడు కథనాలు ప్రచురిస్తోంది. ఎన్నికల దృష్ట్యా బాబును బతికిచేందుకు కుయుక్తులు పన్నుతోంది. ఇందుకు ప్రభుత్వంపై కక్షగట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది.

గతంలో ఎవరూ ఉండేవారు కాదు



నేను లీలామహల్ సర్కిల్ వద్ద ఉన్న స్కావెంజర్స్ కాలనీలోని హెల్త్ సెంటర్‌కు గతంలో వెళ్తే ఎవరూ ఉండేవారు కారు. మధ్యాహ్నం వరకే ఓపీ చూసేవారు. మందులు కూడా సక్రమంగా ఇచ్చేవారు కాదు. ఇప్పుడు అలా లేదు. బాగా చూస్తున్నారు. అన్ని రకాల వ్యాధులకు మందులు ఇస్తున్నారు. ప్రసవం కూడా ఇక్కడే చేస్తున్నారు. ముందు ఒక డాక్టరు ఉండేది కష్టం. ఇప్పుడు ఇద్దరు డాక్టర్లు ఉంటున్నారు. ఓ నర్సు రాత్రి వేళల్లో పనిచేస్తోంది.

–గంగాదేవి, తిరుపతి

మంచి వైద్యం



గతంలో బీఎస్ ఆర్‌పేట ఆరోగ్య కేంద్రం అంత బాగా ఉండేది కాదు. డాక్టర్లు ఉండేవారు కారు. సిబ్బంది లేక ఒకరిద్దరుతోనే నెట్టుకొచ్చేవారు. ఇప్పుడు 14 మంది సేవ చేస్తున్నారు. మంచిగా వైద్యం అందిస్తున్నారు. మందులు, మాత్రలతో పాటు ల్యాబ్ పరీక్షలు కూడా ఇక్కడే చేస్తున్నారు. డాక్టర్లు ఎప్పుడూ రోగులకు అందుబాటులో ఉంటున్నారు. క్యాంపులు పెట్టి ఇంటికాడే పరీక్షలు చేసి మా బాగోగులను చూసుకున్నారు.

– విజయా రాయల్, తిరుపతి

తెప్పోత్సవం..పరిపూర్ణం

తిరుపతి కల్చరల్: శ్రీరామచంద్ర పుష్కరిణిలో మూడు రోజులుగా చేపట్టిన శ్రీకోదండరామస్వామి వారి తెప్పోత్సవాలు మంగళవారం ధప్తి ముగిశాయి. తెప్పోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొల్పి తోమాలసేవ, సహస్ర నామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం చేపట్టారు. చివరి రోజు మంగళవారం సాయంత్రం శ్రీసీతారామలక్ష్మణులు ఆలయం నుంచి ఊరేగింపుగా శ్రీరామచంద్ర పుష్కరిణికి వేంచేపు చేశారు. అక్కడ విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పను శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి వారు అధిరోహించి పుష్కరిణిలో తొమ్మిది చుట్లు విహరిం భక్తులను అనుగ్రహించారు. ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్ భక్తులు పాల్గొన్నారు.

చెవిరెడ్డితోనే ధీమా... భరోసా

- కష్టకాలంలో ఆదుకున్న నాయకుడికే అండగా ఉంటాం
- చంద్రగిరి వైఎస్సార్‌సీపీలో వలసల జోష్
- రామచంద్రాపురం, తిరుపతి రూరల్ మండలాల్లో టీడీపీని వీడిన నాయకులు
- పార్టీలోకి స్వాగతించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి


రామచంద్రాపురం: కొత్త వేపకుప్పంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మోహిత్‌రెడ్డి


సత్యవేడు: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్

తిరుపతి రూరల్: 'విపత్కర పరిస్థితుల్లో...జనం పిట్టల్లా రాలుతున్న వేళ...నేనున్నానంటూ ప్రాణాలను ఫణంగా సేవలు అందించిన అరుదైన నాయకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి. కష్టకాలంలో ఆదుకున్న చెవిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం' అంటూ పార్టీలకతీతంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి మద్దతు వెల్లువెత్తుతోంది. తాజాగా తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాల నుంచి టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంగళవారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో రామచంద్రాపురం మండలం కొత్త వేపకుప్పం పంచాయతీకి చెందిన టీడీపీ నేతలు నాగేశ్వర్ రెడ్డి, సాంబశివరెడ్డి, రాజా రెడ్డి, నరేష్, శంకరయ్య, రామకృష్ణ రెడ్డి, చంద్రరెడ్డి, దాము రెడ్డి, దేవరాజులు రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డితో పాటు 20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. పల్లెల ప్రగతికి కృషి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెంట నడుస్తామని తెలియజేశారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి జై కొట్టారు. తమపై, వైఎస్సార్ సీపీ పాలనపై ఎంతో నమ్మకంతో పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానని ఈసందర్భంగా మోహిత్ రెడ్డి హామీ ఇచ్చారు. సర్పంచ్ హిమల్ రెడ్డి, చరణ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

తిరుచానూరులో వైఎస్సార్‌సీపీ జోష్

తిరుచానూరు పంచాయతీలో వైఎస్సార్‌సీపీ ఫుల్ జోష్‌లో దూసుకుపోతుంది. మేజర్ పంచాయతీ పరిధిలో ప్రతి కాలనీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ వలసలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీకి చెందిన టీడీపీ యువత నవీన్, హరీష్, కుమార్, శివ, లోకేష్, సంగీత, సుజాత, సంధ్య, అనసూయ, స్వప్న, లక్ష్మి, కుమారి, కల్పన, సరిత, దేవితో పాటు 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. తుమ్మలగుంటలో తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఇందిరమ్మ కాలనీలో గతంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధిని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి చేశారని, అందుకే వారి నాయకత్వాన్ని బలపరిచేందుకు వైఎస్సార్‌సీపీలో చేరినట్లు పార్టీలో చేరిన వారు తెలిపారు. మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ 'నాన్న బాటలో నడుస్తూ...పిలిస్తే పలికే వ్యక్తిగా' ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. వైఎస్సార్‌సీపీ విజయానికి సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. తిరుచానూరు ఎంపీటీసీ సభ్యుడు నరేష్‌రెడ్డి, వెంకటేష్, హరి పాల్గొన్నారు.

జిల్లాలో ఫ్యాన్ జోరు

వరదయ్యపాళెం: జిల్లాలో ఫ్యాన్ జోరు పెంచింది. విస్తృత ప్రచారాలతో దూసుకుపోతోంది. ఈ క్రమంలో పలువురు కూటమి నేతలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. ఇందులో భాగంగా మంఘలవారం పిచ్చాటూరు మండలం, అడవికండ్రిగ గ్రామానికి చెందిన 35 టీడీపీ, బీజేపీ సానుభూతి కుటుంబాలు ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రాజేష్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సత్యవేడులో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కుమార్, రాజేంద్ర, బాబు, పళని, వేణుగోపాల్, షణ్ముగం, మురళి, ధనవేలు, ఆంజనేయులు, అశోక్, గోపి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు కేవీ.చలపతిరాజు, రాష్ట్ర కార్యదర్శి కేవీ.భాస్కర్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యులు శోభన్, రమేష్ రాజు, పార్టీ మండల ఉపాధ్యక్షులు సుబ్రమణ్యంరెడ్డి, సర్పంచ్ కిరణ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, జేసీఎస్ కన్వీనర్ తొప్పయ్య, నాయకులు మోహన్, సూరిబాబు రెడ్డి, చెంగల్రాయ రెడ్డి, విశ్వనాథం, రమేష్, బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారీగా చేరికలు


రాపూరు: మధుసూదన్‌రావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, మస్తాన్‌యాదవ్

రాపూరు: రాపూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీదేవి, ఆమెభర్త తుమ్మలపల్లి మధుసూదన్‌రావు తన అనుచరులు వెయ్యి మందితో వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. బీసీ నాయకులు బొల్లిగర్ల మస్తాన్ యాదవ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, నాయకులు వెంకటసుబ్బయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విజయవాణిలో ఉత్తమ ఫలితాలు


పాఠశాల టాపర్ వైష్ణవి


చర్మిళ


రిషిత


కార్తీక్


గణేష్

చౌడేపల్లి: చౌడపల్లె మండలం విజయవాణి నగర్‌లోని విజయవాణి ప్రవేటు విద్యాసంస్థలో పదో తరగతి ఫలితాల్లో 99.10 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ నాయుని చంద్రశేఖర మూర్తి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 111 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 110 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. జి.వైష్ణవి 583 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలించిందన్నారు. జి.చర్మిళ 577 మార్కులు, ఎం.రిషిత 572 మార్కులు, ఎం.కార్తీక్ 571మార్కులు, ఎం.గణేష్ 571 మార్కులు సాధించినట్టు తెలిపారు. మరో 36 మంది విద్యార్థులకు 500 మార్కులకు పైగా వచ్చినట్లు చెప్పారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను,ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపల్ జ్యోతి రాణి, హెచ్‌ఎం కరుణ, అకడమిక్ అడ్వయిజర్ పురుషోత్తం రెడ్డి, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ నాయుని గురుప్రసాద్ అభినందించారు.

పరిశోధనల పెంపే లక్ష్యం


అధ్యాపకులు, విద్యార్థులతో కేఎస్‌ఎంఎస్ రాఘవరావు

ఏర్పేడు: అధ్యాపకులు, విద్యార్థులలో అభ్యాసాన్ని ప్రోత్సహించడం, పరిశోధనలను పెంపొందించడం ఐఐటీ ప్రాథమిక లక్ష్యమని ఐఐటీ తిరుపతి అడ్మినిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్ డీన్, యాక్టింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎస్‌ఎంఎస్ రాఘవరావు అన్నారు. మంగళవారం మండలంలోని ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో ప్రపంచ పుస్తక, కాపీరైట్ దినోత్సవం సందర్భంగా నూతన లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్, ఇంజినీరింగ్, సోషల్ సైన్సెస్, హ్యూమానిటీస్ విభాగాల్లో ఇటీవలి పోకడలపై సుమారు ఐదు వేల పుస్తకాలను ప్రదర్శిస్తున్నట్లు వివరించారు. పాఠ్యపుస్తకాల నుంచి సూచన, పరిశోధన పుస్తకాల వరకు ఉంటాయని చెప్పారు. ఎగ్జిబిషన్‌లో ప్రఖ్యాత రచయితలు, ప్రచురణ కర్తల నుంచి పుస్తకాల సమగ్ర సేకరణను ప్రదర్శిస్తున్నట్లు వెల్లడించారు. రోజూ ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు లైబ్రరీ విద్యార్థులకు అందుబాటుతో ఉంటుందన్నారు. ఐఐటీ డైరెక్టర్ కేఎన్.సత్యనారాయణ, డిప్యూటీ లైబ్రేరియన్ ప్రశాంతకుమార్ బెహెరా, లైబ్రరీ అడ్వైజరీ కమిటీ నేతృత్వంలో సేకరణ అభివృద్ధికి, సాహిత్య అన్వేషణకు వేదికగా పనిచేస్తుందన్నారు. లైబ్రరీ చైర్మన్ ప్రొఫెసర్ రఘురామరాజు, కన్వీనర్ డాక్టర్ అరుణ్ కే.మన్నా, అసిస్టెంట్ లైబ్రేరియన్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ అభ్యర్థిగా శ్రీకాళహస్తి వాసి


నామినేషన్ వేస్తున్న మహమ్మద్ గౌస్

శ్రీకాళహస్తి: తిరుపతి ఎమ్మెల్యేఅ భ్యర్థిగా శ్రీకాళహస్తికి చెందిన మహమ్మద్ గౌస్ మంగళవారం నామినేషన్ వేశారు. తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందించారు. శ్రీకాళహస్తిలో విద్యనభ్యసించిన మహమ్మద్ గౌస్ ఉద్యోగరీత్యా తిరుపతిలో స్థిరపడ్డారు.

బంగారు ఆభరణాలు తరలిస్తున్న వాహనం సీజ్


ఆభరణాలను పరిశీలిస్తున్న రూరల్ సీఐ

చిల్లకూరు : తనిఖీలు చేస్తున్న అనుమతులు లేకుండా చెన్నైకి బంగారు ఆభరణాలను తరలిస్తున్న వాహనాన్ని మంగళవారం పోలీసులు గుర్తించి సీజ్ చేశారు. గూడూరు సీఐ వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు నెల్లూరు నుంచి చెన్నైకి వివిధ షోరూంలకు చెందిన 13 కేజీల బంగారు ఆభరణాలు, 21 కేజీల వెండి వస్తువులు ఓ వాహనంలో తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వీటికి సంబంధించిన ధ్రువపత్రాలు చూపించాలని షోరూం ప్రతినిధులను కోరగా వారి వద్ద ఏమీ లేవు. అందుకు సంబంధించిన పత్రాలను తీసుకు రావాలని సూచించారు. అయితే ప్రతినిధులు ఆలస్యం చేయడంతో బంగారు వస్తువులు, వెండి వస్తువులు ఆదాయపన్ను శాఖకు అప్పగించనున్నట్లు సీఐ తెలిపారు. బంగారు, వెండి వస్తువులు సుమారు రూ 9.50 కోట్లు ఉంటుందన్నారు. తనిఖీలో ఒకే కంపెనీకి చెందిన వాహనం ఇప్పటికి మూడు పర్యాయాలు పట్టుబడడం విశేషం.